ప్రజాశక్తి
ఆదివారం 25 డిసెంబర్ 2022 8 పేజీలు


ఎన్‌టిఆర్


కృష్ణా

ఉట్టిపడిన తెలుగుదనం

మాతృభాష ఔన్నత్యాన్ని చాటిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

'స్వభాషను పరిరక్షించుకుందాం - స్వాభిమానాన్ని పెంచుకుందాం' అనే నినాదంతో కృష్ణాజిల్లా తెలుగు రచయితల సంఘం, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ప్రపంచ సాహిత్య వేదిక, సిద్ధార్థ అకాడమి (విజయవాడ) సౌజన్యంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్ర, శనివారాల్లో రెండురోజులపాటు జరిగిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు విజయవంతంగా ముగిశాయి. అమ్మభాష తెలుగును కాపాడుకోవటానికి అందరూ కృషిచేయాలని మహాసభలు తీర్మానించాయి. విజయవాడ నగరంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో మహాసభల ప్రారంభం సందర్భంగా పెద్ద సంఖ్యలు కవులు, భాషాభిమానులు, సాహిత్యవేత్తలు పాల్గొన్నారు. తొలి తెలుగు ప్రధాని పివి నరసింహారావు వేదిక పైన కవి సమ్మేళనాలు, తెలుగు భాషకు జాతీయ ఖ్యాతిని


నన్నయ్య వేదికపై అభివాదం చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి శేషసాయి, బుద్ధప్రసాద్, జొన్నవిత్తుల తదితరులు

తెచ్చిన భాషాభిమాని, తెలుగు విశ్వవిద్యాలయ నిర్మాత ఎన్ టి రామారావు వేదికపై సాహితీ సదస్సులు జరిగాయి. తొలుత మహాసభలను మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జి.వి.పూర్ణచంద్, అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు మహాసభలను పర్యవేక్షించారు. సరస్వతీ సమ్మాన్ పురస్కారం గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్, సిలికానాంధ్ర వ్యవస్థాపకులు కూచిబొట్ల ఆనంద్ సందేశాలు ఇచ్చారు. ముగింపు సభలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.వి.శేషసాయి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. సినీ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, ఐఎఎస్ అధికారి ఎ.బి.వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నేత తులసిరెడ్డి ప్రసంగించారు. ఉదయం ఆదికవి నన్నయ్య వేదికపై సిబిఐ పూర్వ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ 'మారుతున్న సామాజిక పరిస్థితుల్లో రచయితల పాత్ర' అనే అంశంపై ప్రసంగించారు. సిపిఎం రాష్ట్ర నాయకులు పి.మధు మాట్లాడుతూ ప్రాంతీయ భాషల ప్రాభవాన్ని కాపాడుకోవాలని కోరారు.

... వార్తలు 8వ పేజీలో


అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



తిరో'గమనం'లో విఎంసి పాలన

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ 'తిరోగమన దిశ"లో పాలన నడుస్తోంది. వివిధ రకాల పన్నుల భారాలతో పాటు సంక్షేమ పథకాల్లో కోత, మరీ ముఖ్యంగా విఎంసి స్థలాలు, ఆస్తులను ప్రయివేటు వారికి లీజుల రూపంలో దీర్ఘకాలంపాటు కట్టబెట్టడం, నిధులు లేక, బిల్లుల చెల్లింపులు సకాలంలో జరగక, అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోవడం వంటి పరిణామాలతో నగరపాలక సంస్థ పాలన గాడితప్పుతున్నట్లుగా తయారయ్యింది. మరోక వైపున అధికారాన్ని అడ్డంపెట్టుకొని, వివిధ మార్గాల్లో అందిన కాడికి దోచుకోవడమే పనిగా అధికార వైసిపి వ్యవహారంగా నడుస్తుందనే విమర్శలు నగరంలో ఇటీవల తరుచూ వినిపిస్తున్నాయి. కౌన్సిల్ సమావేశంలో కానీ, చివరకు ఎంతో ప్రాధాన్యత కల్గిన స్థాయి సంఘం సమావేశాల్లో అడ్డగోలు నిర్ణయాలు జరుగుతుండటం పట్ల కూడా పెద్ద ఎత్తున నగర వాసుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగర ప్రజల ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విలువైన ఆస్తులు, స్థలాలు, పార్కుల వంటివి కాపాడి, వాటిని అభివృద్ధి చేయాల్సిన నగరపాలక సంస్థ అధికారపక్షం వాటిని ప్రయివేటు వారికి లీజుల పద్ధతిలో దీర్ఘకాలం పాటు కట్టబెడుతుండటంతో, చివరికి అవి వ్యాపార కేంద్రాలుగా మారిపోయి, ప్రయివేటు లీజు దారులకు కనకవర్షం కురిపించే ఒక సాధనాలుగా తయారవుతున్నాయి. ఫలితంగా అవి విఎంసి నుంచి ప్రయివేటు వాళ్ల చేతికి పోతుండటంతో ప్రజలకు అందుబాటులో లేకపోగా, డబ్బు వెచ్చిస్తేనే అహ్లాదం కానీ, ఎంటర్‌టైన్‌మెంట్ కానీ ఉండదనే పరిస్థితి అధికార వైసిపి నిర్ణయాలు ఉంటున్నాయ. కోట్లాది రూపాయల విఎంసి నిధులతో వెచ్చించి ఇటీవల అభివృద్ధి పరిచిన రాజీవ్‌గాంధీ పార్కును చివరకు దీర్ఘకాలం పాటు ప్రయివేటు వాళ్లకు లీజు కివ్వడంతో, దానిని చేజిక్కించుకున్న వారు పార్కును కాస్త వివిధ రకాలుగా డబ్బు సంపాదించుకోవడానికి ఆదాయ వనరుగా తయారు చేసుకొని, దానిని ఎక్కడికక్కడ, ఏ బిట్‌కాబిట్ అన్నట్లు విభజించి, పెద్ద ఎత్తున రేట్లు నిర్ణయించేశారు. ఈ వ్యవహారం అంతా అధికార వైసిపి స్వయంగా చేసిన నిర్ణయాలే అని చెప్పక తప్పదు. ఇదే రీతిలో భవానీపురం ఏరియాలో ఉన్న బరంపార్కును కూడా లీజుకివ్వడానికి టెండర్లను ప్రభుత్వం ఆహ్వానించినట్లు తెలిసింది. ఎక్కడెక్కడ విలువైన స్థలాలు, పార్కులు వంటి వాటిని 10 ఏళ్లకు పైగా ప్రయివేటు వారికి అతి తక్కువ రేట్లకు లీజుకిస్తూ...తద్వారా నగర ప్రజలకు పుర సేవలే దూరమయ్యే నిర్ణయాలు (మిగతా 6లో)


పింఛన్ల తొలగింపును నిరసిస్తూ విఎంసి 50వ డివిజన్‌లో శనివానం ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు

వీక్షణం

క్రిస్మస్ కాంతులు





విమానాశ్రయంలో అలర్ట్

ప్రజాశక్తి-గన్నవరం: కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కరోనా నేపథ్యంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు అప్రమత్తారు. ఇతర రాష్ట్రాల నుండి, దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు కోవిడ్ ప్రోటోకాల్ నిబంధనలు అమలు చేయడం ప్రారంభించారు. దేశంలో కోవిడ్ కొత్త వేరియంట్ బీఎఫ్ -7 కేసులు నమోదవుతున్న దృష్ట్యా ఎయిర్‌పోర్టు, వైద్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. షార్జా నుండి శనివారం సాయంత్రం వచ్చిన 140 మంది ప్రయాణికుల వివరాలను కోవిడ్ నిబంధనల ప్రకారం అధికారులు నమోదు చేసుకున్నారు. అనంతరం ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం ప్రయాణికుల్లో



ర్యాండమ్‌గా 2 శాతం చొప్పున నలుగురికి ఆర్టీపీసీఆర్ టెస్టులు చేశారు. ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎం. లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రయాణికులకు కోవిడ్ ప్రోటోకాల్ నిబంధనలను వర్తింప జేయనున్నట్లు చెప్పారు. మాస్కుల వినియోగం తప్పనిసారి చేయడంతో పాటు థర్మల్ స్క్రీనింగ్ ర్యాండమ్ ఆర్టీపీసీఆర్ టెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. డీఎంఅండ్ హెచ్ డాక్టర్ గీతాబాయి మాట్లాడుతూ విదేశాల నుండి వచ్చే ప్రయాణికులందరి వివరాలు నమోదు చేయడంతో పాటు ర్యాండమ్ కోవిడ్ పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీపీసీఆర్ పరీక్షలో కోవిడ్ వచ్చినట్లు నిర్ధారణ అయితే సదరు ప్రయాణికులను క్వారంటైన్‌కు తరలించడంతో పాటు ఆ విమానంలో వచ్చిన మిగిలిన ప్రయాణికులందరూ కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని సమాచారం ఇవ్వనున్నట్లు చెప్పారు. థర్మల్ స్క్రీనింగ్, ఆర్టీపీసీఆర్ పరీక్షల నిమిత్తం అవసరమైన సిబ్బందిని ఎయిర్‌పోర్టులో నియమించినట్లు తెలిపారు.

పెండింగ్ జీతాల కోసం కాంట్రాక్టు కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-వన్‌టౌన్ : విజయవాడ రైల్వే స్టేషన్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులపై కక్ష సాధింపు విడనాడాలని, ఇటీవల పనిలో తీసేసిన ఆదిలక్ష్మి, ప్రసద్‌లను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఎన్.సి.హెచ్. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రైల్వేలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ శనివారం సి.ఐ.టి.యు విజయవాడ పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో రైల్వే డి.ఆర్.ఎం. ఆఫీసు వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచనేస్తున్న ఆదిలక్ష్మి, ప్రసాద్‌లను అక్రమంగా పనిలో నుండి తొలగించటం అన్యాయమన్నారు. వారిని వెంటనే పనిలో పెట్టుకోవాలని రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని, ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్‌లను అందరికీ సక్రమంగా చెల్లించాలని, అవసరానికి సెలవులు ఇవ్వాలని, కార్మికులపై కాంట్రాక్టరు కక్షసాధింపు చర్యలను ఆపాలని కోరారు. తొలగించిన ఆదిలక్ష్మి,ప్రసాద్‌లను పనిలో పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు పశ్చిమ సిటీ కార్యదర్శి ఈ.వి. నారాయణ, నాయకులు వెంకటేశ్వరరావు, సీతారాములు, సత్యబాబు, దుర్గారావు, కోటిబాబు, సాంబులు పాల్గొన్నారు.



ధర్నాలో ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ తదితరులు



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి- అభివద్ధికి కషి చేస్తుందని ,అందులో భాగంగానే రైతుల పండించిన ప్రతి పంటకు మద్దతు ధర ఇస్తూ ,నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం గ్రేడ్ -ఏ రకానికి క్వింటాకు మద్దతు ధర రూ.2060 అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంటమాల నిర్మల- రాజేంద్ర, మాజీ సర్పంచ్ వేల్పుల కిషోర్, ఎంపీటీసీ పెసరమల్లి రమాదేవి-స్టాలిన్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం


ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పున్నమిఘాట్ కృష్ణా నదిలో ఓ గుర్తు తెలియని మగ శవం లభ్యమైన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. మృతుడి వయసు 30-35 సంవత్సరాలు ఉంటుందని, ఒంటి మీద నలుపు రంగు నైట్ ఫ్యాంట్, తెలుపు రంగు ఫుల్ హ్యాండ్ షర్ట్ ధరించి వున్నాడని సిఐ ఉమర్ తెలిపారు. కుడిచేయిపై శివుడి బొమ్మ, చిన్ను అని డిజైన్ ఉందని ఎగమ చేయిపై గిటార్ బొమ్మ, స్టార్స్ సింబల్‌తో జేసిస్ అని ఉందన్నారు. ఇతని గురించి ఆచూకీ తెలిసిన వారు భవానీపురం పోలీసులను సంప్రదించాలని సిఐ ఉమర్ కోరారు.

పెనుగంచిప్రోలులో చోరీలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలుబీ గ్రామంలో శుక్రవారం రాత్రి దొంగలు హల్చల్ చేశారు. స్థానిక పడమర బజార్ ప్రధాన రహదారి వినాయకుడి గుడి వద్ద నివాసం ఉంటున్న వంగవీటి చిన్న బ్రహ్మానందం దుకాణంలో షట్టర్లు తెరిచి లోనికి వెళ్ళిన దొంగలు 15000 రూపాయలు , 250 గ్రాముల బంగారం అపహరించారు. అలాగే సత్రం సెంటర్ వద్దనున్న రెడ్డి షాపులో ప్రవేశించి 15వేల రూపాయలు,ఈ దుకాణం పక్కనే ఉన్న మరో రెండు దుకాణాల్లో కూడా దొంగతనానికి ప్రయత్నం చేసినట్టు స్థానిక పోలీసులు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎసైఐ శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని నందిగామ డిఎస్పీ నాగేశ్వరరెడ్డి, జగ్గయ్యపేట సిఐ నాగ మురళి చిల్లకల్లు ఎస్ఐ అర్జున్ రావు పరిశీలించారు. దగ్గరలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్ ను కూడా పరిశీలించారు. వీలైనంత త్వరగా దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

అన్ని రంగాల్లో రాష్ట్రం దివాళా : టిడిపి

ప్రజాశక్తి-ఎ.కొండూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దివాళా తీసిందని తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ శావల దేవదత్ విమర్శించారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని చీమలపాడు, పెద్ద తండా గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను అసమర్ధను ప్రజలకు వివరించారు. మండలంలో కిడ్నీ వ్యాధితో ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. తిరువూరు ఏఎంసీ మాజీ అధ్యక్షుడు అలవాల రమేష్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, గడ్డి కృష్ణారెడ్డి, వనపర్ల డేవిడ్ రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బెజవాడ శంకర్, మాజీ సర్పంచ్ తిరుపతిరావు పాల్గొన్నారు.



ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



పిల్లల నడుమ కేక్ కట్ చేస్తున్న కెవిపిఎస్ నాయకులు



దుప్పట్ల పంపిణీ చేస్తున్న కోయసుధ

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక మాచవరం యారంవారివీధిలోని అంబేద్కర్ కమ్యూనిటీ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న 'ఫూలే-అంబేద్కర్ పత్రిక అధ్యయన కేంద్రం' నిర్వాహ ణలో జరుగుతున్న "ట్యూషన్ పాయింట్" లో కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నిర్వహుకులు ట్యూషన్ పిల్లలు, స్థానిక పెద్దలతో కేక్ కట్ చేయించి, ప్రజలకు క్రిస్మస్, నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండి మెడ క్రాంతికుమార్, జి నటరాజు, తూర్పు సిటీ ఉపాధ్యక్షులు గుడిసె అమత రావు, కొసనం కోటేశ్వరరావు, ట్యూషన్ పాయింట్ టీచర్ ఎలశల చార్మి, బాల,బాలికలు పాల్గొన్నారు. హాజరయిన పిల్లలకు జనవిజ్ఞాన వేదిక వారు ముద్రించిన "ఆకాశం నీలిరంగు గా ఎందుకు మారింది" అనే పుస్తకాన్ని పంపిణీ చేశారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం : ఏసుక్రీస్తు బోధనలు మానవాళి కీ చిరస్మరణీయమని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ అన్నారు. మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలయోగి నగర్ మెట్రోపాలిటన్ మిషన్ చర్చిలో శనివారం సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు అనంతరం దాతల సహకారంతో వద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభు మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రకాష్ బాబు, మంద సలోమి, ట్రస్ట్ సభ్యులు రాజేంద్రప్రసాద్,కోశాధికారి డి విజయలక్ష్మి,డిమాధవి, కే నాగమణి,వద్ధులు, మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని మల్కాపురం గ్రామంలో ఫెలోషిప్ చర్చ లో శుక్రవారం రాత్రి ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నల్లగొండ ఎల్ఈఎఫ్ పాస్టర్ అంభోజి బాబురావు పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం పిల్లలు, యువత పాటలు, నత్యాలు, స్కిట్లతో ఆహుతులను అలరించారు. అనంతరం ప్రేమ పూర్వక విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు బాబురావు, శాంసన్, సంఘస్తులు పాల్గొన్నారు.అలాగే జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ లో సీఐ నాగమురళి ఆధ్వర్యంలో ఎస్సై బివి రామారావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన పాస్టర్లు కుమార్, శ్రీనివాస్ లు కేక్ కట్ చేసి, క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు.

పింఛన్లు తొలగించడం దారుణం

ప్రజాశక్తి-నందిగామ

కొత్త ఏడాది ముఖ్యమంత్రి జగన్ పెన్షన్ దారులకు కానుకగా పెన్షన్ల తొలగింపును అందిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎద్దేవా చేశారు. పెన్షన్ల తొలగింపు ను ఖండిస్తూ మాజీ సౌమ్య శనివారం తన కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ కరెంటు బిల్లు ఎక్కువ వచ్చింది అనే సాకుతో సంక్షేమ పథకాలు, పెన్షన్ లు తొలగించడం దారుణమన్నారు. నందిగామ నగర పంచాయతీలో 4200 పెన్షన్లు వస్తుండగా వాటిలో సుమారు 330 పెన్షన్లను అకారణంగా కుంటి సాకులతో తొలగింపు చర్యలకు పాల్పడడం తగదన్నారు.

మదర్ సర్వీస్ సొసైటీ గౌరవ అధ్యక్షుడిగా మోదుగు మోహనరావు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి బి కాలనీలో మోదుగు మోహన్ రావు నివాసంలో మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లాది ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవ కోసం ఎటువంటి లాభావేక్ష ఆశించకుండా స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు.అనంతరం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి బి కాలనీకి చెందిన ప్రముఖ కార్మిక నేత మోదుగు మోహనరావుని మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. వివిధ సామాజిక కార్యకర్తలు ఎస్.ఎస్ పిరా,కలపాల శేషారావు, నరేష్, విద్యాధరరావు, వి.ఆర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-విజయవాడ : శాంతి, దయ, కరుణ, ప్రేమ ప్రపంచానికి చాటి చెప్పిన ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని సెంట్రల్ నియోజకవర్గ ప్రజలందరికీ ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ భావాన్ని, సేవాతత్పరతను బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. సహనం, క్షమాగుణాలు ఎంత గొప్పవో చాటేందుకు ఆ కరుణామ యుడు తన రక్తం చిందించారన్నారు, ప్రపంచానికి శాంతి మార్గం చూపారన్నారు. ప్రతిఒక్కరూ సహనం, ప్రేమ కలిగి ఉండాలని, నిస్సహాయులపై కరుణ చూపాలని శతాబ్దాల క్రితమే క్రీస్తు ప్రబోధించారని గుర్తుచేశారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం

క్రిస్మస్ పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులను క్రిస్టియన్ సోదర సోదరీమణులకు జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, మైనార్టీ నాయకులు, ఐజ గ్రూప్ అధినేత షేక్ గయాజుద్దిన్ (ఐజా) అందజేశారు. శనివారం భవానీపురంలోని తన కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వందలాది మందికి ఐజా నిత్యావసర కానుకలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఠాగూర్ అజయ్ వర్మ, ఆలమూరు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కంచికచర్ల : ఉపాధ్యాయులు బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని యూటీయఫ్ జిల్లా కార్యదర్శి ఎ సుందరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో శనివారం కంచికచర్ల, వీరులపాడు మండలాల యూటీయఫ్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమయంలో పాల్గొన్న సుందరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు బదిలీల ప్రక్రియ లో రేషనలైజేషన్ లో జూనియర్స్ తో పాటు సీనియర్లకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీపియస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న డీఏ వెంటనే ఇవ్వాలని, ఉపాధ్యాయులకు ఫేషియల్ హాజరు విధానాన్ని రద్దు చేయాలని, బోధనకు సంబంధించిన బాధ్యత మాత్రమే అప్పగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు సంజీవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై యూటీయఫ్ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు డి హరి ప్రసాద్, నాయకులు మహేశ్వర వెంకటేశ్వరరావు, పులి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక : కంచికచర్ల, వీరులపాడు మండలాల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు. కంచికచర్ల మండల అధ్యక్షులు గా జీ వీ గంగాధర్, ప్రధాన కార్యదర్శి గా కె నాగేశ్వర్ రావు, వీరులపాడు మండల శాఖ అధ్యక్షుడు గా కె నాగేశ్వర గుప్తా, ప్రధాన కార్యదర్శి గా కె ప్రభాకర్ ఇతర



కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె ఫణీంద్ర, యం రామారావు, యన్ దుర్గాదేవి, వెంకట్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కాల్వలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండలం వీరవల్లి గ్రామ ఏరియాలో ఆంధ్ర మేడిపర్మ్ ఫ్యాక్టరీ ఎదురుగా పోలవరం గట్టుకి కాలకృత్యాలకు వెళ్లిన మల్లవల్లి గ్రామానికి చెందిన చింతా ప్రసాద్ (27) కాల్వలోకి ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందాడు. మృతదేహాన్ని గన్నవరం ప్రభుత్వ హాస్పటల్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హనుమాన్ జంక్షన్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి-కోడూరు : క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని, అవనిగడ్డ సర్కిల్ పరిధిలోని, నాగాయలంక, అవనిగడ్డ ,కోడూరు మండలాల్లో జూదం, కోడిపందాలు, పేకాట, నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ హెచ్చరించారు. కోడూరు పోలీస్ స్టేషన్ లో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోడి పందాలు, పేకాట,జుదాలు, అసంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా పోలీస్ స్టేషన్లోని ఎస్ఐలు తన సిబ్బందితో కలిసి గ్రామాలలో పర్యటించి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే శనివారం తెల్లవారుజామున ఉల్లిపాలెం నుండి మచిలీపట్నం వెళుతున్న బొలెరో వ్యాన్లో 15 క్వింటాలు, రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

మట్టి ఖర్చులకు సాయం అందజేత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని విశ్వనాధపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఖాతాదారులైన తుంగల నాగమణి మతి చెందగా మట్టి ఖర్చులు నిమిత్తం 10 వేల రూపాయలను సంఘ చైర్ పర్సన్ తోట వెంకట నాంచారమ్మ, సీఈవో చుండూరు రమేష్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ తోట వెంకట నాంచారమ్మ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు రైతులకు పంట సాగు విషయంలోనే కాక రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారి కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాధపల్లి గ్రామ ప్రముఖులు కొండవేటి వీర వెంకట నారాయణ రావు, తోట వెంకట దామోదరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలి : కొల్లు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను వేధించడం తగదని మాజీ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం మచిలీపట్నం నియోజకవర్గంలోని చిన పోతేపల్లి గ్రామంలో రైతుల పొలాలు సందర్శించి ధాన్యం పరిశీలి ంచారు. అక్కడ నుంచే జిల్లా అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫోన్ ద్వారా విషయం తెలియజేసి సమస్య పై తక్షణమే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు గొపు సత్యనారాయణ, కుంచే దుర్గాప్రసాద్, తలారి సోమశేఖర్,మినవల్లి నాగేశ్వరరావు, వాలిశెట్టి తిరుమలరావు,కటం మధుసూదన రావు,లింగం విజయ్, కాగిత సుబ్రహ్మణ్యం కమ్మిల మధు, కమ్మిల మధు, బండి శ్రీరాములు,కాగిత శేషు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఐ సందీప్, తదితరులు

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న ప్రజాశక్తి కాలమానికను సమ యానికి విడుదల చేయటం క్రమశిక్షణకు నిదర్శనమని ఎస్సై డి. సందీప్ అన్నారు. శనివారం స్థానిక చల్లపల్లి పోలీస్ స్టేషన్లో మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాలకు చెందిన ప్రజాశక్తి కాలమానికను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు వాకా రామచంద్రరావు, సిఐటియు చల్లపల్లి మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, రైతు సంఘం నాయకులు గోళ్ళ సాంబశివరావు, కార్మిక నాయకులు దేవు నాగేశ్వరరావు, నడకుదుటి శ్రీనివాసరావు మాజేరు పి ఎస్ ఎస్ చైర్ పర్సన్ అర్జా శివశంకర్, స్టేషన్ రైటర్ తిరుమలరావు, ఘంటసాల చల్లపల్లి విలేకరులు లంకే శ్రీనివాసరావు, కుంపటి బాబురావు విశ్రాంత ఉద్యోగి పైడి పాముల బాబురావు పాల్గొన్నారు.

'కైకాల' పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా కృషి చేస్తా

● ఎంపీ బాలశౌరి



కైకాల భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : నవరస నటనా సార్వభౌముడు కైకాల సత్యనారాయణ పేరును చిరస్థాయిగా నిలిపే విధంగా కృషి చేస్తానని ఎంపీ బాలశౌరి అన్నారు. సీనియర్ నటుడు కైకాల సత్య నారాయణ అంత్యక్రియలు శనివారం జూబ్లిహిల్స్‌లోని మహాప్రస్థానంలో ముగిశాయి. భౌతిక కాయాన్ని సందర్శించటానికి మహాప్రస్థానానికి చేరుకుని యంపి బాలశౌరి, టీటీడి బోర్డు సభ్యులు దాసరి కిరణ్‌కుమార్ నివాళులర్పించారు. అనంతరం బాలశౌరి మాట్లాడుతూ కైకాల స్వగ్రామం కౌతవరంలో ఆయన పేరు మీద కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గుడివాడలో ఉన్న కైకాల సత్యనారాయణ కళాక్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసి పేరును చిరస్థాయిగా నిలిపే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు. సినిమా పరిశ్రమలో పౌరాణిక, జానపద, చారిత్రక, సంఘిక చిత్రాలు అనే తారతమ్యాలు లేకుండా దాదాపు ఆరు దశాబ్దాలుగా నటునిగా తన సేవలను అందించారన్నారు. సత్య నారాయణ భౌతికకాయాన్ని ఎంపి చితివరకు మోసుకుంటూ తుది నివాళులు అర్పించారు.

వీఆర్ సిద్ధార్థలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - పెనమలూరు : వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో 1995 నుండి 97వ సంవత్సరం వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం అపూర్వంగా కలిశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీరామ్‌జీ రాఘవన్ పాల్గొన్నారు. సుమారు 200 మంది విద్యార్థులు దేశ విదేశాల నుంచి పాల్గొని తమ మధుర జ్ఞాపకాలను, అనుభవాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఎం రాజయ్య, ఏవి. రత్న ప్రసాదు, పర్వతనేని రవికుమార్, సిహెచ్ జానకి రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జీవీ అకాడమీలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులోని జివి అకాడమీ స్కూల్‌లో శనివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రసంగికులుగా పాస్టర్ దానియేలు పాల్గొని విద్యార్థులు ఇతరులకు సహాయపడే గుణాన్ని చిన్ననాటి నుంచి అలవర్చుకోవాలని అన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న జివి అకాడమీ సంస్థల చైర్మన్ వెంపటి గోపీచంద్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా తమ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. జివి అకాడమీ స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



లావయ్య మృతికి నివాళి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపకులు ఒకరైన పైడికొండల లావయ్య(79) మృతికి సిఐటియు బంటుమిల్లి మండల కమిటీ ప్రగాఢ సానుభూతి తెలియ జేసింది. శనివారం జరిగిన అంతిమ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ధనశ్రీ, బంటుమిల్లి కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు గుత్తికొండ శ్రీనివాసరావు, పామర్తి వెంకన్న, కార్పెంటర్ వర్కర్స్ నాయకులు అబ్బులు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే రవిలు లావయ్య మృతదేహానికి నివాళులర్పించారు.

పింఛన్ల తొలగింపునకు చర్యలు

● గ్రామ, వార్డు సచివాలయలకు చేరిన జాబితాలు

ప్రజాశక్తి-విజయవాడరూరల్ : అవ్వాతాతలు, వితంతు, వత్తి దారులు, దివ్యాంగులతో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇచ్చే వైఎస్సార్ పెన్షన్ కానుకలను పలు రకాల ఆంక్షలతో తొలగించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులను కూడా జారీ చేసింది. 2023 జనవరి నుంచి అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు గురువారమే గ్రామ, వార్డు సచివాలయాల వారీగా ఆ ప్రాంతంలోని తొలగింపు జాబితాలు చేరాయి. విజయవాడ రూరల్ లో గతంలో 16,213 మంది పెన్షన్ దారులు వున్నారు. వీరిలో మండలంలో దాదాపు గా 2 వేలమంది కి జనవరి నుంచి పెన్షన్ నిలుపుదల చేయనున్నారు. విద్యుత్ బిల్లు ఆధారంగా 300యూనిట్లు, అంతాకంటే ఎక్కువ గా విద్యుత్ వాడిన వారిని పెన్షన్ కు అనర్హులు గా గుర్తించి తొలగిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే వాలేంటీర్ల ద్వారా సమాచారం అందుకున్న అవ్వ, తాత లు, వత్తి, వికలాంగులు అందోళన చెందుతున్నారు.

మంత్రి జోగి రమేష్ క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పెడన : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రజలకు, క్రైస్తవ సోదర సోదరీమణులకు మంత్రి జోగి రమేష్, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రేమ భావాన్ని, సేవాతత్పరతను , క్షమాగుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పెద్ద పండుగ క్రిస్మస్ అని, క్రీస్తు బోధనలు ప్రపంచానికి మార్గదర్శకాలను, ప్రజలందరూ ఆనందోత్సహాలతో ఈ పర్వదినాన్ని వేడుకగా జరుపుకోవాలన్నారు.



నూతన దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పాస్టర్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. శనివారం పమిడిముక్కల మండలంలోని హనుమంతపురం, వైనంపూడి, ముళ్ళపూడి గ్రామాల్లోని పాస్టర్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు, పమిడిముక్కల మండల ఉపాధ్యక్షులు మహేష్, వైయస్సార్ పార్టీ నాయకులు సొంటి వెంకటేశ్వరావు పాల్గొన్నారు. కష్ణాపురంలో జరిగిన కార్యక్రమంలో వేరంగి చిరంజీవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్‌రావు, కంబపు రాంబాబు, పాతూరి చంద్రపాల్, మన్నె కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : పేద ప్రజలను సొంత ఇంటి యజమానులుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కషి చేస్తున్నారని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. శనివారం ఆత్కూరు గ్రామంలో జగనన్న గృహాలను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్కూరు గ్రామంలోని లేవవుట్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకుర్చేందుకు క్షేత్రస్థాయిలో సిబ్బంది అందరిని కలుపుకుంటూ ఇంటింటికి తిరుగుతున్నట్లు చెప్పారు. ప్రజలకు ఈ పథకం పై అవగాహన కల్పించి గహ నిర్మాణం కొట్టుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ లేఔట్ లో లబ్ధిదారులకు గహ నిర్మాణ సంస్థ ఇచ్చే రుణము కంటే అదనంగా 35 వేల రూపాయలు డ్వాక్రా గ్రూపులో నుంచి గహలక్ష్మి రుణ పథకం కింద గన్నవరం ఇండియన్ బ్యాంకులో 23 మందికిరుణాలు ఇచ్చేందుకు చర్యలుతీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది వాలంటరీలు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం

కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్న గన్నవరం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి షేక్ గౌస్ కు ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ రూ. 25 వేలు ఆర్థిక సాయం చేశారు. స్థానిక శాసనసభ్యుని కార్యాలయంలో శనివారం ఎంపిపి అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎలిజబెత్ రాణి చేతుల మీదుగా నగదును గౌస్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పేద ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి నిమిత్తం ఎమ్మెల్యే వంశీమోహన్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. తాపీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గౌస్ అనారోగ్య పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి కామినేని ఆస్పత్రిలో చికిత్స చేయించినట్లు తెలిపారు. అతని ఒక కిడ్నీ పూర్తిగా దెబ్బతినడంతో ఆరోగ్య శ్రీ పథకంలో ఆపరేషన్ చేయించినట్లు చెప్పారు. ఎంపిటిసి సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు, గన్నవరం వార్డ్ సభ్యులు లుక్కా ప్రసాద్, సగ్గుర్తి చంద్రిక, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బజాజ్ ఆటో 150 సీసీ బైక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బెంజిసర్కిల్ వద్ద గల వరుణ్ బజాజ్ షోరూమ్‌లో శనివారం సాయంత్రం బజాజ్ ఆటో 150 సీసీ బైక్ పల్సర్ ఆధునాతన వెర్షన్‌ను యూ ట్యూబర్ యం.ప్రభాకర్ ఆదిత్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ మంది యువత పల్సర్ బైక్‌ను ఇష్టపడుతున్నారని అత్యాధునికంగా మార్పులు చేసి నూతన బైక్‌ను తాను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. వరుణ్ బజాజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ సరికొత్త పల్సర్ 150 బైక్‌ను ఆధునిక, స్పోర్టీ డిజైన్‌తో తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈకొత్త బైక్‌లో శక్తివంతమైన 149.68 సీసీ ఇంజన్ , 4 స్ట్రోక్, 2 వాల్స్, ఎయిర్ కూల్డ్ ఇంజన్‌ను ఏర్పాటుచేశారన్నారు. ఈవాహనం రెండే వేరియంట్లలో సింగిల్ డిస్క్, ట్విన్ డిస్క్‌లో లభ్యమవుతుందన్నారు. సింగిల్ డిస్క్ వేరియంట్ ఎక్స్ షోరూమ్ ధర రు. 1,16,781లు కాగా, ట్విన్ ఎక్స్ షోరూమ్ ధర రు. 1,19,782గా నిర్ణయించారన్నారు. ఈకార్యక్రమంలో బజాజ్ ఆటో రీజనల్ సర్వీస్ మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి , వరుణ్ బజాజ్ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** పట్టణంలోని బజాజ్ షోరూంలో శనివారం పల్సర్ టీ 150 స్పోర్ట్స్ టైపు బైక్ 150 సిసి ఇంజన్ నూతన బైక్ ను ప్రముఖ న్యాయవాది పసుపులేటి సత్య శ్రీనివాస్ ప్రారంభించారు. షోరూం ప్రతినిధి చౌడవరం జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నూకల సాంబశివరావు (సాంబ), వట్టెం మనోహర్, వల్లాల విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రముఖులు ధనలక్ష్మి, రాము పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ వరుణ్ బజాజ్ షోరూం కొత్త బజాజ్ పి.150 పల్సర్ బైక్ ను నందిగామ ఎసిపి జి.నాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. వేమా శ్రీనివాస్ (డిజిఎం) జీఎం పద్మజ, లక్ష్మీ ఫైనాన్స్(ఆర్ఎం) పాలేటి రవి ప్రసాద్ మరియు ఎన్ అప్పారావు, స్టాఫ్ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలును ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు తక్కువ ధరకు దాన్యం అమ్మి మోసపోవద్దని తెలిపారు. రెడ్డిగూడెం సహకార సంఘం ద్వార ఇప్పటి వరకు 257 మంది రైతులు పండించిన 8370 క్వింటాళ్ల దాన్యం కోనుగోలు చేసినట్లు తెలిపారు. సోసైటీ పరిధిలోని రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరకు కోనుగోలు చేస్తామన్నారు.

భవన నిర్మాణ కార్మికుడు మృతి

ప్రజాశక్తి-వీరులపాడు : మండలంలో జుజ్జూరు గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు రైలు నుంచి జారిపడి మృతిచెందారు. సేకరించిన వివరాల ప్రకారం ఇటీవల అజ్మీర్ దర్గాకు 30 మంది యువకులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు బయలుదేరి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో రైలు నుండి జారిపడి షేక్ రోహల్లా (40) మృతిచెందినట్లు రైల్వే పోలీసులు సమాచారం అందించారు. రోహల్లాకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. షేక్ రోహల్లా సిఐటియు మండల కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్ సంతాపం తెలియజేసి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

కైకాల సత్యనారాయణకు నివాళి

ప్రజాశక్తి-కంచికచర్ల : అనారోగ్యంతో కన్నుమూసిన ప్రముఖ నటుడు కైకాల సత్యనారాయణ మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటని పలువురు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం కైకాల చిత్ర పటానికి మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు వేమా వెంకట్రావు, నాయకులు అన్నదాత రామకష్ణ, గుత్తా రత్నం, వెలగా తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ



డీఈఓకు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-మైలవరం : విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం సోమేశ్వరరావు కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సరోజ లు డిమాండ్ చేశారు. ఇద్దరు టీచర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జి కొండూరు జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుకకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుందని, విద్యాబుద్ధులు చెప్పాల్సిన గురువులే విద్యార్థులపై లైంగిక వేధింపులకు గురి చేస్తే వారికి రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. కొందరు మహిళలు చదువు దూరంగా ఉంటున్న నేపథ్యంలో విద్యాలయాల్లో ఇలాంటి ఘటనలు జరగటం దారుణమన్నారు. విద్యాలయాల్లో విద్యార్థులకు భద్రతా చర్యలు చేపట్టాలని లైంగికంగా వేధిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి కొండూరు మండల డి వై ఎఫ్ ఐ. కార్యదర్శి సంగీత్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై కేసు నమోదు

ప్రజాశక్తి మైలవరం : విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలో ఉపాధ్యాయుడు పై కేసు నమోదు చేసినట్లు జి.కొండూరు పోలీసులు తెలిపారు.జి కొండూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు విషయాన్ని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ కు ఫిర్యాదు చేయగా అనంతరం ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలో లెక్కలు మాస్టర్ గా పనిచేస్తున్న వేమిరెడ్డి నర్సిరెడ్డి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రార్థిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ మేరకు జి కొండూరు పోలీస్ స్టేషన్లో శనివారం ఫోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సామాజిక, ఆర్థిక అభివృద్ధికి చర్యలు: మల్లాది విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం పేదల సామాజిక, ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుటుందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. 28వ డివిజన్ 202 వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం జరిగింది. వైఎస్సార్ సీపీ డివిజన్ కోఆర్డినేటర్ కనపర్తి కొండా, అధికారులతో కలిసి భానునగర్ సెంటర్ సాయిబాబా గుడి వద్ద నుంచి ఎమ్మెల్యే పాదయాత్ర ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే విస్తత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, జోనల్ కమిషనర్ అంబేద్కర్, నాయకులు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు రెవెన్యూ డివిజన్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం తిరువూరులో శనివారం ఘ నంగా జరిగింది. జిల్లా వినియోగదా రుల రక్షణ మండలి సభ్యులు కొప్రపో లు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభు త్వ విభాగాల్లో ఏవైనా అపరిష్కృతం గా ఉన్న సమస్యలు ఏవైనా ఉంటే తన దష్టికి తీసుకు వస్తే ఆయా విభాగాల జిల్లా అధికారుల దష్టికి అవసరమై కలెక్టర్ దష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వినియోగ దారుల హక్కుల రక్షణ చట్టం 2019 కి చెందిన ముఖ్యాంశాల వివరాలను మండలి చైర్మన్ కోదండరామయ్య వివరించారు. ఈకార్యక్రమంలో సీని యర్ పాత్రికేయులు మోహన్ రావు, రక్షణ మండలి నాయకులు నరహర శెట్టి సుబ్బారావు, తాడిశెట్టి ఉత్తమ్ కుమార్, తిరువూరు ఈవోఆర్డి రత్నం, వివిధ గ్రామాలకు చెందిన మండలి సభ్యులు పాల్గొన్నారు

క్రీడాకారిణికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఎ.కొండూరు : ఏ కొండూరు లోని కస్తూరిభా విద్యాల యంలో చదువుతూ ఇటీవల అంతరా ్జతీయ స్థాయిలో జరిగిన కర్రసాము పోటీలలో బంగారు పతకం సాధించిన గోపాల పురం గ్రామానికి చెందిన అజ్మీర శైలజకు ఏ కొండూరు మండలం వైఎస్ఆర్ సీపీ యూత్ ప్రెసిడెంట్ కాలసాని చెన్నారావు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. శైలజ త్వరలో జమ్మూ కాశ్మీర్లో జరగబోయే కర్ర సాము పోటీలలో పాల్గొనటానికి అవకాశం వచ్చింది. కానీ ఆమె తల్లిదండ్రులకు ఆర్థిక



స్తోమత లేకపోవడంతో స్పందించిన చెన్నారావు ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ర సాము పోటీల్లో ఈ ప్రాంతానికి చెందిన శైలజ బంగారు పతకం సాధించడం ఎంతో సంతోషంగా ఉందని, ఆమె క్రీడా పోటీల్లో ఎన్నో పథకాలు సాధించాలని అన్నారు. భవిష్యత్తులో ఆమెకు ఆర్థిక అవసరాలు తీర్చడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు

మణికంఠ ట్రేడ్ ఫెయిర్ వింటర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : చేనేత హస్త కళారంగా అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. శాతవాహన కాలేజ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన మణికంఠ ట్రేడ్ ఫెయిర్ వింటర్ ఎగ్జిబిషన్ ను శనివారం సెంట్రల్ నియోజవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు లాంచనంగా ప్రారంభించారు. జపాన్ ముఖద్వారంతో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ ఎమ్మెల్యే మల్లాది విష్ణును ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్, చేనేత హస్తకళల స్టాల్స్ ను సందర్శించి ధరల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ కు వచ్చిన సందర్శకులకు జపాన్ లో ఉన్న అనుభూతి కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. వింటర్ ఎగ్జిబిషన్ ను నగరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇలాంటి ప్రదర్శనలు మరిన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. తదనంతరం ప్రదర్శన నిర్వాహకులు సయ్యద్ అనీఫ్ అయ్యప్ప రెడ్డి మాట్లాడుతూ ప్రదర్శనలో కలంకారీ



బెడ్ షీట్స్, హర్యానా పానిపట్ సారంగాపూర్ ప్రాంతాలకు చెందిన కళాకారులు తయారుచేసిన వస్తువులు ఎగ్జిబిషన్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఏటికొప్పాక బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయని,జ్యువెలరీ కాస్మెటిక్ ఐటమ్స్ మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఫిబ్రవరి నెల 12వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కుక్కల అనిత, శాతవాహన కాలేజ్ కరస్పాండెంట్ నిడుమోలు రమా సత్యనారాయణ ఎగ్జిబిషన్ నిర్వాకులు అడపా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా 'కేబీఎన్' పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఏ విద్యాసంస్థకైనా అక్కడ చదివి ఉన్నత స్థాయిలకు చేరిన పూర్వ విద్యార్థులే నిజమైన ఆస్థి అని కాకరపర్తి భావనారాయణ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనుకుంట్ల శ్రీనివాసులు అన్నారు. కేబీఎన్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య అతిథులుగా హాజరైన తొమ్మండ్రు శేషయ్య, తూనుకుంట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ 57 సంవత్సరాలుగా కేబీఎన్ కళాశాల అద్వితీయమైన ప్రగతిని అందిపుచ్చుకొని విజయపథంలో ముందుకు సాగుతోందన్నారు. కేబీఎన్ కళాశాల ఎందరినో అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత కళాశాలకే దక్కుతుందని రంగస్థల, సినీ రచయిత, దర్శకుడు ముదిలి సంజీవి అన్నారు. అలాగే తనలాంటి ఎందరో విద్యార్థులకు ఎన్నో నేర్పించి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగటానికి కేబీఎన్ కళాశాల కషి చేసిందని కలర్ ఫోటో చిత్ర కథానాయకుడు, ఆ కళాశాల పూర్వ విద్యార్థి సుహాస్ పేర్కొన్నారు. డిగ్రీ చదువుకున్న తాను అనేక అంశాల్లో శిక్షణ పొందానన్నారు. తొలుత 1965 సంవత్సం విద్యార్థి, ఎస్ఆర్ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యక్షులు ఉసిరిక ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దివ్వెల రామకష్ణ, జల్లూరి నాగ శ్రీనివాసరావు, హిందూ హైస్కూల్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి మల్లయ్య, కళాశాల కోశాధికారి అన్నం రామకష్ణారావు, రాజకీయ



జ్యోతిప్రజ్వలన చేస్తున్న దృశ్యం

నాయకులు దొంతిరెడ్డి వేమారెడ్డి, నాట్య కళాకారిణి జమునారాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు, రిటైర్డ్ అధ్యాపకులు దారా సత్యనారాయణ శర్మ తదితరులు ప్రసంగించారు.

పలుచోట్ల సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల శనివారంనాడు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పెదపారుపూడి : పెదపారుపూడి తహశీల్దార్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గుడివాడ రెవెన్యూ డివిజన్, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు చాట్ల అజయ్ కుమార్ నిర్వహించారు. తహశీల్దార్ ఎన్.నాగభూషణం



అవనిగడ్డలో

అధ్యక్షత వహించారు. ఎపి పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ జి.శ్యాంబాబు, కోఆర్డినేటర్ రెవ.సువర్ణబాబు రెవ ఉప్పలపాటి ఆశీర్వాదం క్రిస్మస్ సందేశాలను అందించారు. తహశీల్దార్ వి.నాగభూషణం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీవో కార్యాలయ ఎఒ శ్రీను నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి నాగిరెడ్డి, ఏపీఎం కాటూరు వసంతరావు, పలువురు వీఆర్వోలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్స్ జి.శ్యాంబాబు, సువర్ణ, బాబు క్యాండిల్ సర్వీస్ చేయగా ఎమ్మార్వో వి.నాగభూషణం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. విఆర్ఓ చాట్ల అజయ్ కుమార్ వందన సమర్పణ చేశారు. **గుడ్లవల్లేరు :** స్థానిక జేమ్స్‌పేట గోషేన్ చర్చిలో శుక్రవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ తంబి మాట్లాడుతూ యేసు క్రీస్తు మార్గంలో నడిచే ప్రతి ఒక్కరికీ ఆయన మెండుగా ఆశీర్వదిస్తారన్నారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సెమీ క్రిస్మస్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జేఏసీ మచిలీపట్నం రూరల్ అధ్యక్షుడు శ్యామ్, ఉచ్చుల గణేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి శేషుబాబు, చర్చి సభ్యులు, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

అవనిగడ్డ : గ్రేస్ బేతేల్ మినిస్ట్రీస్ డైరెక్టర్ పామర్తి ప్రశాంతి దీవెన ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు అనాథ పేదలకు స్వెటర్లు, మహిళలు, చిన్న పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. అవనిగడ్డ రెండో వార్డ్‌లో కాలువ గట్టు మీద ఉన్న ఎస్టీలకు, చిన్న వంతెన దగ్గర ఉన్న ఎస్టీలకు, లంకమ్మ మాన్యం దగ్గర కాలవ గట్ల మీద ఉన్న యాచకులు, బస్టాండు ప్రాంతంలోని యాచకులకు స్వెటర్లు పంపిణీ చేశారు. అవనిగడ్డ మండల పరిషత్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఇన్చార్జి ఎంపీడీవో బి శైలజ కుమారి కేక్ కట్ చేసి కార్యాలయం సిబ్బందికి ప్రజాప్రతినిధులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఎంపీపీలు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్ల కిరణ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, ఎంపిటిసి సభ్యులు గొల్ల కృష్ణకుమారి,. ఒ.నరేష్ బాబు, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి


గుడ్లవల్లేరులో

వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు రగ్గులు పంపిణీ

అవనిగడ్డ : మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామంలో గన్నే తులసమ్మ భద్రయ్యల జ్ఞాపకార్థం వారి మనవడు ఎన్నారై గన్నే వెంకటరమణ ఆర్థిక సహకారంతో గ్రామంలోని వంద మంది వృద్ధులు, వికలాంగులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామారావు, మైనేని పసి అబ్బాయి, పలువురు గ్రామ యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


పెదపారుపూడిలో

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ కార్మిక వర్గానికి 26,000 కనీస వేతనాలు ఇవ్వాలని సిఐటియు కష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు డిమాండ్‌చేశారు. ఉయ్యూరులోని పెద్ద ముఠా ఆఫీసు వద్ద శనివారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో



ప్రభుత్వ రంగం నానాటికీ నిర్వీర్యమవుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. జనవరి 2 నుంచి నాలుగో తేదీ వరకూ భీమవరంలో సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలు జరగబోతున్నాయన్నారు. సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్‌పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాజేష్, ఉయ్యూరు మండల కార్యదర్శి సబ్జా బాలగంగాధర్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు వినయ్ ,శ్యామ్, పెద్ద ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు చింతయ్య, నాగరాజు, వీరబాబు, శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్, కూలర్ బహూకరణ

ప్రజాశక్తి-గన్నవరం

బి కే ఆర్ వృద్ధాశ్రమం, అమ్మ చిల్డ్రన్ హోమ్ గన్నవరంలోని అనాథ బాలల, వద్ధుల సౌకర్యార్థం ఆశ్రమానికి



వాటర్ ఫిల్టర్ కూలర్‌ను బి. లక్ష్మి అరుణ శనివారం బహూకరించారు. ఈ సందర్భంగా లక్ష్మి అరుణ మాట్లాడుతూ అనాథ బాలలకు, వృద్ధులకు మంచినీరు అందించాలనే ఉద్దేశంతో మానవతా దృక్పథంతో వాటర్ ఫిల్టర్ కూలర్‌ను ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ప్రముఖ ఆడిటర్ కెవిఎస్‌హెచ్ నగేష్, ఆశ్రమ నిర్వాహకులు మాధవి, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అనాథ పిల్లలకు భోజనం పంపిణీ చేశారు.

తానా హాస్యావధానికి డాక్టర్ పుల్లేటికుర్తికి ఆహ్వానం

ప్రజాశక్తి-గుడ్లవలేరు

స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన మేథమెటిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పుల్లేటికుర్తి ఎస్.వి.శ్రీనుబాబుకు ప్రపంచ సాహిత్య వేదిక తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) ఆదివారం ఆన్‌లైన్ లో నిర్వహించే హాస్యావధానానికి ఆహ్వానం అందింది. నెల నెలా తెలుగు వెలుగు పేరిట తానా నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా జూమ్



వేదికగా ఆన్ లైన్‌లో హాస్యావధానం ప్రక్రియను హాస్య బ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ తెలిపారు. 43వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్యం సమావేశంలో భాగంగా హాస్యావధానం భారత కాలమానం ప్రకారం రాత్రి 8.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పృచ్ఛకుల విభాగంలో అంకురార్పణ కవిత్వం రచయిత, వర్ధమాన కవి, శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళా వేదిక జాతీయ కార్యదర్శి డాక్టర్ పుల్లేటికుర్తి ఎస్.వి.శ్రీనుబాబును ఆంధ్రప్రదేశ్ నుండి ఆహ్వానించినట్లు చిగురుమళ్ళ శ్రీనివాస్ తెలిపారు. పుల్లేటికుర్తికి ఈ అవకాశం రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎంఆర్‌సిహెచ్‌శాస్త్రి, డైరెక్టర్ డాక్టర్ బి.కరుణ కుమార్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్రబాబు, డాక్టర్ జి.ఎస్.భాస్కరరావు, డాక్టర్ ఎస్.ఆర్.కె.రెడ్డి, సాహిత్యాభిమానులు, సాహితీవేత్తలు, శ్రీశ్రీ కళా వేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, శ్రీశ్రీ కళా వేదిక సభ్యులు, పలువురు ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు అభినందనలు తెలిపారు.

వెంకటేశ్వరరావుకు ఉత్తమ న్యాయవాది పురస్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డకు చెందిన ప్రముఖ న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావుకు ఉత్తమ న్యాయవాది పురస్కారం లభించింది. హైదరాబాద్‌కు చెందిన ఆలిండియా తెలగా, కాపు, బలిజ సంఘం లోయర్ ట్యాంక్ బండ్ వారు ఈ పురస్కారం ప్రకటించారు. ఈ అవార్డును ఆదివారం హైదరాబాదులో అందజేయనున్నట్లు న్యాయవాది వెంకటేశ్వర తెలిపారు. 1959 జులై 1న పేద వ్యవసాయ కుటుంబంలో ఆయన జన్మించారు. మోపిదేవి మండలం పెదపోలు గ్రామంలోని తండ్రి లక్ష్మీ నరసయ్య, తల్లి సీతామహాలక్ష్మి. పెదప్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారు. అనంతరం మోపిదేవి, అవనిగడ్డలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో పలు వేదికలపైన బంగారు పతకాలను స్వీకరించారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ పూర్తి చేశారు. బిఎల్, ఎంఏ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పూర్తిచేశారు. మచిలీపట్నంలో



ఎస్.చలపతిరావు, బ్రహ్మయ్య నాయుడుల వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేశారు. సంచలనం సృష్టించిన దివిసీమలోని వేకనూరులో జరిగిన ఐదు హత్యల కేసులను వాదించారు. ఉమ్మడి హైకోర్టులో టీ బాలిరెడ్డి జస్టిస్ కే సురేష్ రెడ్డిలతో సంయుక్తంగా ప్రాక్టీస్ చేశారు. స్వాతంత్ర సమరయోధుడు మాజీ మంత్రి కీర్తిశేషులు మండలి వెంకటకృష్ణారావు, ఆయన తనయుడు మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌లకు ఎన్నికల చీఫ్ ఏజెంట్‌గా పనిచేశారు. చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీకి కృష్ణా జిల్లా లీగల్ సెల్ చైర్మన్‌గా అవనిగడ్డ అసెంబ్లీ ఇన్చార్జిగా పనిచేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఆయనకు ఈ పురస్కారం లభించడం పట్ల పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

ధమాకా సినిమా విజయోత్సవ యాత్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ధమాకా సినిమా విజయం వుత్సాహాన్ని ఇచ్చిందని ధమాకా సినిమా కథ, స్క్రీన్ ప్లే, మాటల రచయిత బెజవాడ ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం చిత్రం విడుదలైన సందర్భంగా స్థానిక రామరాజు థియేటర్ కు చిత్ర బృందం విచ్చేసింది. ఈ సందర్భంగా బెజవాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ బందరువాసి అయిన నేను ఈ స్థాయి కి ఎదగడం ఎంత ఆనందాన్నిచ్చిందని, రవితేజ సినిమాకు కథ రచన స్క్రీన్ ప్లే అందించడం చాలా అదష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ చిత్రాన్ని ఇంత విజయానికి సహకరించిన ప్రేక్షకు దేవుళ్లకు రవితేజ ఫ్యాన్స్ కు ఆయన కతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో నాగార్జున తో ఒక చిత్రం ఉన్నదని, అలాగే సినిమా పరిశ్రమలో డైరెక్టర్ గా ముందుకు సాగుతున్నట్లు ఆయన విశ్వాసాన్ని తెలియజేశారు. తొలుత చిలకపూడి లోని ప్రసన్నను రవితేజ ఫాన్స్ గొప్ప ఊరేగింపుగా పురవీధుల గుండా థియేటర్ వద్దకు తీసుకురావడం జరిగింది.



మాట్లాడుతున్న బెజవాడ ప్రసన్నకుమార్

ధాన్యాన్ని ఆర్‌బికెల్లోనే విక్రయించండి : ఎఒ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్

జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల ప్రకారం శనివారం మచిలీపట్నం మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పై రైతు లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు మచిలీపట్నం మండల వ్యవసాయధికారి జివి శివకుమార్ తెలిపారు. రైతులు ధాన్యం విక్రయం చేయాలనుకుంటే ముందుగా రైతు భరోసా కేంద్రానికి వచ్చి షెడ్యూల్ చేయించు కోవాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ సహాయంతో తేమ శాతం నిర్ధారణ చేసుకుని,17 శాతం తేమ వుంటే 75 కేజీల బస్తాకి రూ.1530 చొప్పున పొందాలన్నారు. ఇందులో ఎవరి ప్రమేయం ఉండదన్నారు. ఎవరైనా ఇబ్బందికి గురిచేస్తే నోటీసు బోర్డు లో జిల్లా మేనేజర్ సివిల్ సప్లయస్, ఆర్ డి ఒ బందర్, తహసీల్దార్, జాయింట్ కలెక్టర్ ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. రైతులు మిల్లుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ధాన్యం విక్రయ కాటా వద్దకు వెళ్లి తూకం సరిగా చూసుకుని ఎఫ్‌టిఒ జనరేషన్ అయ్యే వరకు ఉండాలని తెలిపారు. అరిసేపల్లిలో రైతులతో పాటు పీ ఏ సీ ఎస్ సెక్రటరీ, పెదపట్నంలో గ్రామ సర్పంచ్, అన్ని గ్రామాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్ సహాయంతో ఈ కార్యక్రమాలు జరిగాయి.



కబడ్డీ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బూదవాడ గ్రామంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా అంతర రాష్ట్రీయ కబడ్డీ గ్రామీణ క్రీడలు సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించిన ఆటల్లో భాగంగా శనివారం ఆంధ్ర, తెలంగాణ కబడ్డీ క్రీడాకారులకు జరిగిన ఫైనల్ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను అందజేశారు. ఈ సందర్భంగా విమలభాను మాట్లాడుతూ నేడు క్రీడలు ఆడడం ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను కూడా అలవాటు చేసుకోవాలని, క్రీడల ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. నేడు మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఫైనల్ కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజయవాడకు చెందిన స్కై టీం వారికి మొదటి బహుమతిగా రూ.30,116 నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బూదవాడ గ్రామ నాయకులు బూడిద నరసింహారావు, ధారావతు బాల్య నాయక్, గడ్డం శ్రీనివాసరావు, రామిశెట్టి భద్రాచలం, పరిటాల రాంబాబు, గుగులోతు సైదా నాయక్ పాల్గొన్నారు.

లైలా మాల్‌లో మల్టీప్లెక్స్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఎం.జి.రోడ్డులోని లైలా మాల్‌లో మూడో మల్టీప్లెక్స్‌ను ఐనాక్స్ ప్రారంభించినట్లు నిర్వాహకులు కె.రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నూతన మల్టీప్లెక్స్‌లో అతిపెద్ద ఆడిటోరియంతో పాటు మూడు స్క్రీన్లు మొత్తం 959 సీట్లు, కలిగి ఉన్నాయన్నారు. ఐనాక్స్ ప్రస్తుతం రాష్ట్రంలో 10 మల్టీప్లెక్స్‌లలతో 39 స్క్రీన్‌లను నిర్వహిస్తుందన్నారు. లైలా మల్టీప్లెక్స్‌లోని మూడు స్క్రీన్‌లలో ప్రతి ఒక్కటీ పూర్తి సౌకర్యవంతంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. అత్యున్నత శ్రేణి సినిమా సాంకేతికతను సౌండ్, ప్రజెక్షన్ కోసం కలిగిఉన్నాయన్నారు. మూడు స్క్రీన్‌లలోనూ అత్యాధునిక ప్రొజెక్షన్ సిస్టమ్ కలిగి ఉందన్నారు.

ప్రమీల సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-నందిగామ: పట్టణంలో మాజీ ఎంపీపీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోవెలమూడి వెంకటనారాయణ మాతృమూర్తి మాజీ జెడ్పిటిసి కోవెలమూడి ప్రమీల ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ జడ్పిటిసి సభ్యురాలుగా మండల అభివృద్ధికి కోవెలమూడి ప్రమీల విశేష కృషి చేశారన్నారు. పార్టీలకతీతంగా ఆమె సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు.

మొదటిపేజీ తరువాయి

తిరో'గమనం'లో విఎంసి పాలన

జరుగుతూ, మరొక పక్కన ప్రయివేటు వ్యక్తులు కోట్లకు పడగలెత్తే నిర్ణయాలు అధికార వైసిపి చకచక చేసుకుంటూ పోతుంది. ఈ నెల 20న మేయర్ అధ్యక్షతన జరిగిన స్థాయి సంఘంలో పలు నిర్ణయాలు జరిగాయి. వాటిల్లో ముఖ్యంగా రాజీవ్‌గాంధీపార్కుకు వచ్చే సందర్శకులు వివిధ కార్యక్రమాలు జరపుకోవడానికి ప్రత్యేకమైన రేట్లను నిర్ణయిస్తూ స్థాయి సంఘం తీర్మానించింది. పుట్టిన రోజు, పెళ్లి రోజు, టివి సీరియల్స్, షార్ట్ ఫిల్మ్, సినిమా షూటింగ్‌లు, స్కూల్ పిల్లల సందర్శన, యోగా, చివరకు వాకింగ్ చేయాలన్నా ఒక ప్రత్యేకమైన టికెట్ రేట్స్‌ను నిర్ణయించడం గమనార్హం. ఈ రేట్లు రూ. ఐదు నుంచి రూ. 10వేల వరకు టికెట్ రేట్లు ఉన్నాయి. ఎవరైనా ఒక రోజు పార్కులో మీటింగ్ నిర్వహించుకోవాలంటే రూ. పది వేలు చెల్లించాలి. పెన్షన్స్ కోత విధిస్తుండటం పట్ల పౌరసంక్షేమ సంఘం, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం వన్‌టౌన్‌లోని 50వ డివిజన్‌లో సదరు బాధితులను కలుపుకొని పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేస్తూ , అధికారులకు వినతిపత్రాలు అందజేయడం జరిగింది.

ఉత్సాహంగా 5కె వాక్ రన్



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: బిఆర్‌టిఎస్ రోడ్డులోని శారదా కళాశాల సమీపం నుంచి శనివారం ఉదయం నిర్వహించిన 5కె వాక్ రన్ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ బాలీవుడ్ నటి చిత్రాలిదాస్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడంలో బీఎన్‌ఐ సభ్యులు ముందుంటారని వారి సమాజ స్ఫూర్తే తనను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని తెలిపారు. నడక మనిషికి ఆరోగ్యాన్ని పెంచుతుందని, తద్వారా ఆనందాన్ని, వెల్త్‌ను సంపాదించుకోవడం ఎంతో సులువని పేర్కొన్నారు. బీఎన్‌ఐ విజయవాడ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతుల పట్ల ప్రతిఒక్కరూ జాలి కాకుండా ప్రేమ చూపాలని కోరారు. ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం ద్వారా మంచి మార్పు కనిపిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బిఎస్‌ఐ సభ్యులు చిత్రాలిదాస్‌ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. 5కె రన్ కార్యక్రమానికి యాపిల్ మెడి ల్యాబ్స్ అధినేత డాక్టర్ చిలకపాటి రామ్‌చంద్ చైర్మన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌ఐ సభ్యులు రాళ్లపల్లి శ్రీనివాస్, సురేన్, ప్రశాంత్ దాస్, విద్యాసాగర్, సుబ్బు పాల్గొన్నారు.

నేడు డయాబెటిస్ ఎండో కాన్ఫరెన్స్



ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: నగరంలోని యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం డయాబెటిక్ ఎండో కాన్ఫరెన్స్ - 2022ను నగరంలోని హెూటల్ వివంతలో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సదాశివరావు యలమంచి తెలిపారు. సూర్యారావుపేటలోని యలమంచి డయాబెటిస్ సెంటర్ నందు శనివారం సాయంత్రం కాన్ఫరెన్స్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మట్లాడుతూ యలమంచి డయాబెటిస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను 2002లో ప్రారంభించామని అప్పటి నుండి నేటి వరకు డయాబెటిస్‌పై అనేక పరిశోధనలు చేయడంతో పాటు సదస్సులు, సెమినార్లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏటా నిర్వహించే డయాబెటిక్ సదస్సులో అత్యాధునిక వైద్య విధానాలతో పాటు మందులు వాటి గురించి తెలియచేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లల్లో షుగర్ వ్యాధి, ఊబకాయం - షుగరు వ్యాధి వంటి వాటిపై దేశంలోనే నిపుణులైన వైద్య సిబ్బంది ప్రసంగించనున్నారని పేర్కొన్నారు. ఈసెమినార్‌కు వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నాలుగు క్రెడిట్ పాయింట్లను ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే డయాబెటిక్ వైద్యంలో అత్యంత సేవలను అందిస్తున్న వారికి ప్రతి ఏటా గోల్డ్ మెడల్‌ను అందిస్తామని ఈఏడాది బెంగుళూరుకు చెందిన ప్రముఖ ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ ప్రసన్నకుమార్‌కు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ అమూల్య యలమంచి, డాక్టర్ ఐశ్వర్యయలమంచి పాల్గొన్నారు.

పల్సర్ టి 150 ఆవిష్కరణ



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని బజాజ్ షోరూంలో శనివారం పల్సర్ టీ 150 స్పోర్ట్స్ టైపు బైక్ 150 సిసి ఇంజన్ నూతన బైక్ ను ప్రముఖ న్యాయవాది పసుపులేటి సత్య శ్రీనివాస్ ప్రారంభించారు. షోరూం ప్రతినిధి చౌడవరం జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ నూతన బైకు యూత్ ఆలోచన అనుగుణంగా తయారు చేయడం జరిగిందని, లేటెస్ట్ ఫీచర్లతో లాంచ్ అయిన బైకును దేశవ్యాప్తంగా లాంచ్ చేయడం జరిగిందన్నారు. 150 సిసి ఇంజన్ తో నూతన ఫీచర్లతో ఈ బైకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నూకల సాంబశివరావు (సాంబ), వట్టెం మనోహర్, వల్లాల విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రముఖులు ధనలక్ష్మి, రాము, చౌడవరపు సాయి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ వరుణ్ బజాజ్ షోరూం కొత్త బజాజ్ పి.150 పల్సర్ బైక్ ను నందిగామ ఎసిపి జి.నాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎసిపి జి.నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి లైసెన్స్ కంపల్సరిగా ఉండాలి అని, హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ పల్సర్ పి.150 చాలా స్టైలిష్ గా ఉందన్నారు. ఈ జనరేషన్ కి ఈ బండి చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బ్రాంచ్ మేనేజర్ టీ వీ రెడ్డి మాట్లాడుతూ పూర్తి సరికొత్త పల్సర్ పి. 150 ఆధునిక, స్పోర్ట్ డిజైన్తో తీర్చిదిద్దటంతో పాటుగా అత్యున్నత మరియు నైపుణ్యంతో ఆవిష్కరించారు. రెండు వేరియేషన్. సింగిల్ డిస్క్ మరియు ట్విన్ డిస్క్ , దీన్ని ఎక్స్ షోరూం ధర సింగిల్ వేరియంట్ ధర 1,16,755నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వేమా శ్రీనివాస్ (డిజిఎం) జీఎం పద్మజ మరియు మరియు లక్ష్మీ ఫైనాన్స్(ఆర్ఎం) పాలేటి రవి ప్రసాద్ మరియు ఎన్ అప్పారావు, స్టాఫ్ పాల్గొన్నారు.

అదుపుతప్పిన టిప్పర్

ప్రజాశక్తి - గంపలగూడెం: కంకర్ డస్ట్ లోడుతో వస్తున్న టిప్పర్ ఎదురుగా వస్తున్న ఎంపీటి టిప్పర్ను తప్పించేందుకు ప్రయత్నించి కందకంలోకి పోయింది. దీనితో టిప్పర్ పూర్తిగా తిరగబడింది. ఈ సమయంలో రహదారులు వాహనదారులు రద్దీగా ఉన్నప్పటికీ ఏ ఒక్కరికి ఇబ్బంది రాకపోవడం విశేషం. ఈ ప్రమాదం శుక్రవారం అర్ధరాత్రి స్థానిక మార్కెట్ యార్డ్ ప్రధాన గేటు వద్ద జరగగా, వినకడప పరిధిలో గల శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్ నుండి కంకరు డస్ట్ ఇతర మెటీరియల్ను అధికలోడుతో నడుపుతున్న నేపథ్యంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల విజయవాడ రోడ్లో ఐఓసీ బంకు ముందు ఒక టిప్పర్ ఒక వ్యక్తిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందగా, ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు జరుగుతుండగా తిరువూరుకు ముందున్న దేవసముద్రం వద్ద ఇదేవిధంగా టిప్పర్ లోడు తిరగబడి ప్రమాదం తప్పింది. 24 గంటలు డ్యూటీలో ఉంటున్న సదరు డ్రైవర్లు నిద్ర తగ్గు ఓర్పులేకో అధిక స్పీడును కంట్రోల్ చేసే పరిస్థితిని కోల్పోతున్నట్లు ప్రజల పేర్కొంటున్నారు.

మహారాజశ్రీ మొవ్వ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.యస్ 2/2022

బిట్వీన్:
వాసురెడ్డి నాగేశ్వరరావు ...వాది
మరియు
జి.వెంకట సుబ్బారావు ....ప్రతివాది
గుమ్మడి వెంకట సుబ్బారావు, తండ్రి.వెంకటేశ్వరరావు
రెసిడెన్సీ కోడాలి, ఘంటసాల మండలం

మీపై పై నెంబరు గల దావాను పై కోర్టులో దాఖలు చేచినాము. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరములు ఉన్నఎడలా ది.3-1-2023వ తేదీన ఉదయం 10-30నిమిషములకు శ్రీ కోర్టు వారు పిలిచినప్పుడు శ్రీకోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు తెలుపగలరు. లేనిచో మీపై దావా గ్రంథములు నడపబడును.

శ్రీ కోర్టువారి అనుమతితో

మొవ్వ
ది.20-12-2022

ఇట్లు
ఇమ్మడిశెట్టి సుబ్బారావు, బి.ఎ., ఎల్.ఎల్.బి
న్యాయవాది,
అవనిగడ్డ, మొవ్వ.

సోచ్ రెడ్ డాట్ సేల్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: రానున్న పండుగల సందర్భంగా సోచ్ షోరూమ్ రెడ్ డాట్ సేల్‌ను ప్రారంభించినట్లు షోరూమ్ ప్రతినిది రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సోచ్ రెడ్ డాట్ సేల్‌ను అత్యంత ఆకర్షణీయంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సోచ్ షోరూమ్ వద్ద, అమ్మకాలను ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఈ సేల్‌లో భాగంగా ఆకర్షణీయమైన రీతిలో 50 శాతం వరకు రాయితీ ఉంటుందన్నారు. విస్తృత శ్రేణిలో చీరలు, సల్వార్ సూట్లు, కుర్తీలు, టునిక్స్, డ్రస్ మెటీరియల్స్‌పై ఆఫర్లు వర్తిస్తాయన్నారు. సోచ్ రెడ్ డాట్ సేల్‌లో విభిన్నమైన రంగుల్లో కాటన్, చందేరి కుర్తీలు సైతం లభిస్తాయని పేర్కొన్నారు.



26న ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ చిల్డ్రన్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ వన్‌టౌన్, భవానీపురం డివిజన్ బడ్జెట్ పాఠశాలల్లోని 200 మంది ఉపాధ్యాయులకు ఈ నెల 26వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు కెబిఎన్ కళాశాల ఆడిటోరియంలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కెబిఎన్ కాలేజీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రోచర్‌ను కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, అసోసియేషన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాజు డేవిడ్ దొంతలూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ శిక్షణా తరగతుల్లో చైల్డ్ సైకాలజీ, ప్రాథమిక విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన బోధన, భౌతిక శాస్త్రంపై నిపుణులు వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ బికె.శిరీషకుమారి, కోశాధికారి ఎస్.కె.ఖాదర్ బాషా, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ ఆర్.బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్స్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ 1 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు నందు
ఖమ్మం
M.V.O.P No.678/2021

బిట్వీన్:
1)వేల్పుల రమ మరియు ఇతరులు
...క్లయిమ్ పిటీషనర్స్
మరియు
1)ఒ.సాంబయ్య
2)బి.రమేష్ ...రెస్పాండెంట్స్

<u>నోటీసు</u>

R1:ఓర్సు సాంబయ్య తండ్రి:రామచంద్రయ్య, వయస్సు:39సం॥, వృత్తి:డ్రైవర్ ఆఫ్ ఆపేట్రాలీ ఆటో బేరింగ్ నెం.AP16TB-2374, నివాసం: ఇం.నెం.14-28-8/39, చలసాని నగర్, రాణిగారి తోట, కృష్ణలంక, విజయవాడ, కృష్ణాజిల్లా, AP.
R2:బత్తుల రమేష్ వృత్తి:ఓనర్ ఆఫ్ ఆపేట్రాలీ ఆటో బేరింగ్ నెం.AP16TB-2374 నివాసం: MK బేగ్, స్కూల్ లైన్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా, AP.

పైన తెలిపిన కేసులో రెస్పాండెంట్స్ 1 అండ్ 2 లపై మోటార్ యాక్సిడెంట్ క్లయిమ్స్ రాబట్టుకొనుటకు పైన తెలిపిన కోర్టు నందు దావా వేసినారు. ఇట్టి దావా వాయిదా ది.4-1-2023 ఉన్నది. కావున ఆ రోజున మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ జవాబు చెప్పుకొనుటకు పైన తెలిపిన కోర్టు నందు ఉ.గం.10-30ని॥లకు హాజరు కాగలరు. లేనియెడల మీ పరోక్షములో తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి అనుమతితో//

పోట్రు వెంకయ్య చౌదరి,
న్యాయవాది,
ఖమ్మం, సెల్.9441121628.

ఏటేటా వైభవంగా క్రిస్మస్ వేడుకలు

ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, టిఎస్ఆర్ గ్రూప్ చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కోడూరు

గత 13 సంవత్సరాల నుంచి కోడూరు మండల కేంద్రంలోని తమ నివాసం వద్ద మెగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, టిఎస్ఆర్ గ్రూప్ చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఏటేటా క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మెగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆదివారంనాడు కూడా వైభవంగా వేడుకలను



నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరించారు. ఈ ఏడాది 14 వ సారి నిర్వహిస్తున్నామన్నారు. ఈ మెగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు వాక్యోపదేశకులుగా డబ్ల్యూ.సి.ఎం కిరణ్ పాల్ రానున్నారని చెప్పారు. అంతర్జాతీయ సంగీత వర్తమానికులు ఏఆర్ స్టీవెన్సన్ గేయాలు ఆలపిస్తారన్నారు. మ్యూజికల్ నైట్,బలమై దేవుని సందేశం, సాంస్కృతిక కార్యక్రమాలు, యూత్ కేక్ కటింగ్ వంటివి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కోడూరు ప్రధాన సెంటర్ వద్ద నుండి తన నివాసం వద్ద వరకు కూడా భారీ విద్యుత్ దీపాలంకరణలతో అందంగా ముస్తాబు చేశామన్నారు. ఆధునిక టెక్నాలజీతో స్టేజీని సిద్ధం చేశామన్నారు. కోడూరు మండల వ్యాప్తంగా భారీ ఫ్లెక్సీలు పెట్టి క్రిస్మస్ వేడుకలు సంబంధించిన ఏర్పాట్లు చేశామన్నారు. ఏటేటా క్రిస్మస్ తో పాటు ఈస్టర్ పర్వదినాలను టీఎస్ఆర్ గ్రూపు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశామన్నారు. సభాధ్యక్షులుగా ప్రముఖ వాక్యోపదేశకులు, ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి పాస్టర్ కోట కరుణ కుమార్ వ్యవహరించనున్నారని చెప్పారు.

పర్సల్ బైక్ ఆవిష్కరణ

గుడివాడ : టెక్నాలజీతో వచ్చిన పల్సర్ నూతన నెక్స్ట జెన్ పి 150తో యువత మరింత ఉత్సహంగా నడపడం జరుగుతుందని వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక పామర్రురోడ్డులో బైపాసు వద్ద గల వరుణ్ బజాజ్ షోరూం నందు పల్సర్ నెక్స్ట్ జెన్ పి 150 నూతన వాహనాన్ని వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రుద్రపాక సర్పంచ్ రాజు, వరుణ్ బజాజ్ షోరూం గుడివాడ బ్రాంచ్ మేనేజర్ జె. శ్రీనివాసరావు, సేల్స్ ఏ.జి. ఎం ప్రసాద్, వర్క్ షాప్ మేనేజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి వినూత్న నిరసన

ప్రజాశక్తి-ఉంగుటూరు

టిడిపి ఉంగుటూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారంనాడు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఉంగుటూరు మండలంలోని వెన్నూతల గ్రామంలో డాక్టర్ ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల శివ దుర్గారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వైసిపి ప్రభుత్వ తీరును ఆళ్ల వెంకటకృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో యునిట్ ఇన్చార్జి వేమారెడ్డి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, బాలకృష్ణ, రంగారావు, అర్జునరావు,రామ్మోహనరావు, బాజీ తదితరులు పాల్గొన్నారు.



బదిలీ కౌన్సిలింగ్ రీషెడ్యూల్ చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో అసంబద్ధాల కారణంగా ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళానికి గురౌతున్నారనీ, జీవోలోని అసంబద్ధాలను సవరించి ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారం చేసిన తర్వాతనే బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించాలని యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు బి.కనకారావు, జె.లెనిన్‌బాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా బదిలీల షెడ్యూలులో మార్పులు చేపట్టాలన్నారు. బదిలీల నిమిత్తం విడుదల చేసిన 187,190 జీవోలలో ఇచ్చిన మార్గదర్శకాలతో అర్హులైన సీనియర్లు తీవ్ర అన్యాయానికి గురికావడంతోబాటు, 117 జీఓ ప్రకారం రేషనలైజేషన్ చేయడంతో అనేక ప్రైమరీ, యుపి స్కూళ్లు నష్టపోతున్నాయన్నారు. ఉపాధ్యాయులు కష్టపడి రోలు పెంచినా వారి పోస్టులు రేషనలైజేషన్‌కు గురికావడంతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 2021 బదిలీలలో వచ్చి రేషనలైజేషన్‌కు గురైన వారికి మాత్రమే రేషనలైజేషన్ పాయింట్లతో బాటు పాత స్టేషన్ పాయింట్లు కూడా వర్తిస్తాయని ఉత్తర్వులలో ఇచ్చినందున 2016, 2017 బదిలీలలో వచ్చి పూర్తికాలం పనిచేయకుందానే రేషనలైజేషన్లకు గురవుతున్న వారు నష్టపోతున్నారన్నారు. గత బదిలీల్లో రేషనలైజేషన్‌కు గురైన వారికి పాత స్టేషన్ పాయింట్లతోబాటు, ప్రిఫరెన్షియల్, స్పాజ్ కేటగిరీలు వర్తింపజేయగా ఈ బదిలీల్లో వాటిని నిరాకరించడంతో సీనియర్లు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. రోజువారీ తీసుకునే నిర్ణయాలు ఉత్తర్వుల రూపంలో కాకుండా వెబెక్స్ ద్వారా అధికారులకు తెలియజేస్తున్నారన్నారు. వాటికి విరుద్ధంగా మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఉపాధ్యాయులను గందరగోళానికి గురి చేస్తున్నారని వారు విమర్శించారు. విద్యాశాఖ అధికారుల వ్యవహార శైలి కారణంగా ఇప్పటికీ ఉపాధ్యాయులు కొందరు దరఖాస్తు చేసుకోలేక పోయారన్నారు. వారికి బదిలీల్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించి న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. జీఓ 117 పేరుతో రేషనలైజేషన్ చేయడం, జిఓ 1280 పరిగణనలోకి తీసుకోకపోవడం, మ్యాపింగ్ సరిగా చేయకపోవడం వంటి కారణాల రీత్యా అవసరం లేకపోయినా ఉపాధ్యాయులు రేషనలైజేషనన్‌కు గురౌతున్నారన్నారు. బదిలీలకు చూపించే ఖాళీల విషయంలో కూడా జిల్లా అధికారుల వ్యవహారశైలి వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారన్నారు. మరికొంత సమయం ఇచ్చేలా బదిలీల షెడ్యూలులో మార్పు చేయాలన్నారు. 2020లో బదిలీలకు ఇచ్చిన జిఓ 64లోని అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే బదిలీలను కొంతకాలం వాయిదావేసి సమస్యల పరిష్కారం పూర్తిగా జరిగిన తర్వాతనే బదిలీల కౌన్సిలింగ్ చేపట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన దిగుతానని హెచ్చరించారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయం : జెసి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా)

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు పటిష్టవంతంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని



విజేతలకు బహుమతులు అందజేస్తున్న జెసి

పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాల ముగింపు సభలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. వినియోగదారుల జిల్లాలో వినియోగదారుల కమిషన్‌కు వినియోగదారుల హక్కులకు సంబంధించిన కేసుల్లో 90 శాతం పరిష్కారమయ్యాయన్నారు. కేవలం రూ.500 నామినల్ ఫీజుతో వినియోగదారులు తమ హక్కుల సమస్యలపై జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు అప్పీలు చేసుకొనే సౌలభ్యం ఉందన్నారు. జిల్లా వినియోగదారుల కమిషన్-1 జడ్జి ఎన్.పద్మారెడ్డి మాట్లాడారు. తొలుత డిఎస్ఓ వి.పార్వతి సభకు స్వాగతం పలికారు. అనంతరం వినియోగదారుల హక్కుల వారోత్సవాల సందర్భంగా వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వపోటీల్లో విజేతలకు నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. జాతీయ వినియోగదారుల దినోత్సవ ప్రత్యేక సంచిక మేలుకొలుపు బుక్లెట్, ఫుడ్ సేఫ్టీ శాఖ ముద్రించిన కల్తీకారం తయారు చేసేవారికి చట్టపరమైన హెచ్చరిక పోస్టర్లు ఈ సమావేశంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాధికారి పి.సీతాపతిరావు, తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ ఎన్‌విఎస్ ఈశ్వరరావు, అసిస్టెంట్ కంట్రోలర్ టి.రాంజేద్రప్రసాద్, డిప్యూటీ డిఇఒ యువి. సుబ్బారావు, ఆహార భద్రతా అధికారి సిహెచ్ గోపాలకృష్ణ, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం సైకం భాస్కరరావు, సీనియర్ అడ్వకేట్ ఎల్.బాలాజీ, వినియోగదారుల సేవా సంస్థల ప్రతినిధులు ఎల్.నాగాంజనేయులు, ఎండి. బాజీ, పి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

కైకాల సత్యనారాయణకు ఘన నివాళి

గుడివాడ : పట్టణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సినీ నటుడు కైకాల సత్యనారాయణకు సంతాప సభను సంఘం గౌరవాధ్యక్షులు నెరసు చింతయ్య అధ్వర్యంలో నిర్వహించారు. శనివారం స్థానిక నీలామహల్‌రోడ్డులోని నెరుసు చింతయ్య కార్యాలయం వద్ద కైకాల మృతికి సంతాప సూచికంగా సభను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, మూడ్డేల రాము, మారడాని వెంకటేశ్వరరావు, నెరుసు చింతయ్యతో కలిసి డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొడాలి రాజా, సభ్యులు స్వామిదాసు, ఎస్.కోటేశ్వరి, మల్లికార్జునరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** సినీ నటుడు బందరు మాజీ పార్లమెంట్ సభ్యులు కైకాల సత్యనారాయణ మృతికి టిడిపి సంతాపం తెలిపింది. శనివారం గాంధీ క్షేత్రంలోని పార్టీ కార్యాలయం వద్ద సత్యనారాయణ చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ సత్యనారాయణ మృతి టిడిపికి తీరని లోటని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు కూడా ఆయన మరణం బాధాకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కోనపరెడ్డి చంద్రశేఖర్, టిడిపి నాయకులు మండలి రామ్మోహనరావు, షేక్ బాబావలి, గుంటూరు వినయ్, లుక్కా శ్రీనివాసరావు, దాసినేని శ్రీనివాసరావు, మొగల్ మో రాజ్, మెగావత్ గోపి పర్మిశెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం

బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ స్పెషలాఫీసర్ డాక్టర్ వెలగా జోషి

విజయవాడ : సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ స్పెషలాఫీసర్ (ఒఎస్‌డి) డాక్టర్ వెలగా జోషి అభినందించారు. విజయవాడ కృష్ణలంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారంనాడు ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం జరిగింది. 250 మందికి క్యాన్సర్ విభాగంలో డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. తొలుత ఈ శిబిరాన్ని వెలగా జోషి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ప్రారంభించి మాట్లాడారు. గత కొన్నేళ్లుగా ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్‌కు చెందిన డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పెదపూడి రవికిరణ్ మాట్లాడారు. కృష్ణలంక వంటి ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటుచేయటం ద్వారా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుతాయన్నారు. ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాసంశెట్టి నందకిశోర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించామని వివరించారు. ప్రెసిడెంట్ తనూజారాణి, ట్రస్ట్ సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం : రావి

గుడివాడ : ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన మార్గంలో పయనించి ప్రేమ, దయా గుణాలను అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం రాత్రి స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని అటో స్టాండ్ వద్ద వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, ది గుడివాడ ఆటో డ్రైవర్స్ యూనియన్‌ల సంయుక్తంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడులకలు ఘనంగా నిర్వహించారు. అనంతర క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.వేణుగోపాలరావు, వి.బాలస్వామి, ఎస్.శ్రీను, కె.విజయ్‌కుమార్, టిడిపి నాయకులు డా౹౹ గొర్జి సత్యనారాయణ, పంద్రాజు సాంబశివరావు, నిమ్మగడ్డ సాయి, కంచర్ల సుధాకార్, అటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, మండల అధ్యక్ష కార్యదర్శులు, టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో వెంట్రప్రగడ గ్రామంలో కేకులను మిఠాయిలను అరటి గెలలను విశ్వాసులకు దైవ సేవకులకు సంఘ పెద్దలకు తదితర క్రైస్తవ సోదరులకు పెద్ద ఎత్తున పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి,) కార్యదర్శి మసిముక్కు రాంబాబు, సంఘ పెద్దలు, విశ్వాసులు మండల స్థాయి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

పెడన : పెడన మండల పరిధిలోని చేవేంద్ర, కమలాపురం గ్రామంలో టిడిపి నాయకులు శనివారంనాడు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం అసమర్థ పాలనను అందిస్తోందని టిడిపి పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాగిత కృష్ణప్రసాద్ విమర్శించారు. టిడిపి మండల అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్, ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీరామమూర్తి, మండల తెలుగు యువత అధ్యక్షుడు కట్ట సతీష్, కాగిత వాసు, కొట్టే వీరరాఘవులు, కొట్టే బాబి, కొట్టే మురళీకృష్ణ,చెన్నూరు సర్పంచి వేముల ప్రసాద్, అంకెం పైడేశ్వరరావు, చెన్నంశెట్టి రామకృష్ణ, పంద్రాజు హరిబాబు, నందిగామ సర్పంచి బొడ్డు చిన్నబాబు, చెన్నూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు చెన్నూరి శేఖర్ పాల్గొన్నారు.

కవులకే సమాజాన్ని మార్చగల శక్తి


పుస్తకాలను తిలకిస్తున్న విదేశీయులు

మహాసభలో తీర్మానాలు ఇవే..

ప్రపంచ రచయితల మహాసభల సందర్భంగా పలు తీర్మానాలను సభ ముందుకు మహాసభల ప్రధాన కార్యదర్శి జి.వి. పూర్ణచంద్‌ప్రవేశపెట్టిగా సభలో ఆశీనులైన కవులు చప్పట్లతో ఆమోదం తెలిపారు.

– మాతృభాషాభిమానంతో భాషా సంస్కృతుల పరిరక్షకులుగా తెలుగు వారంతా తెలుగు నేలపైన తెలుగును వర్ధిల్ల చేయాలి

– శతక పద్యాలు, సూక్తులు, జాతీయాలు, సామెతలు వంటివి నేర్పించడం ద్వారా పిల్లలను తెలుగులో తల్లిదండ్రులు ఎదగనివ్వాలి.

– ఎంత తెలుగు వస్తే అంత తేలికగా ఇతర భాషలు, శాస్త్ర సాంకేతిక విషయాలు వంటబడతాయనే యునెస్కో సూచనను పరిగణలోకి తీసుకోవాలి

యువతీ యువకులు ఆధునిక సాంకేతిక ఉపకరణాలలో తెలుగు వాడకం పెరగాల్సిన అవసరం ఉందని గుర్తించాలి

– పాఠశాలల్లో తెలుగు భాషా సాంస్కృతిక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లల్లో మాతృభాషపై అవగాహన మమకారం కల్గించటానికి విద్యా సంస్థలు కృషిచేయాలి

–। జాతీయ విద్యా విధానం 2022 ప్రకారం ప్రాథమి స్థాయిలో ఒకటి నుండి 5వ తరగతి వరకు మాతృభాషలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య బోధించాలి

– ఇంటర్, డిగ్రీ, స్థాయిలో రెండో భాషగా తప్పనిసరిగా తెలుగును బోధించేలా చర్యలు తీసుకోవాలి

– తమిళనాట తమిళ మాధ్యమంలో చదివిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో 20 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న పద్ధతిలో తెలుగు మాధ్యమంలో చదివిన వారికి కూడా రిజర్వేషన్ కల్పించాలి

– సర్వీస్ కమిషన్ పరీక్షలలో తెలుగు చదివితే 5 శాతం ప్రోత్సాహక మార్కులు ఇచ్చే పద్ధతిని కొనసాగించాలి.

– హైస్కూల్, కళాశాల స్థాయిలో పాఠ్యాంశాల్లో చరిత్రకు సంబంధించిన అంశాలను కూడా చేర్పించాలి.

– విభజన క్రమంలో భాగంగా చారిత్రక ఆధారాల విభజనకు చర్యలు కూడా వేగవంతం చేయాలి.

– మారుతున్న సామాజిక పరిస్థితులపై రచయితలు దృష్టిని సారించాలి. విలువలు, మానవ సంబంధాలు పెరిగేలా కృషిచేయాలి. సమాజంలో పెచ్చు మీరుతున్న వాణిజ్య ధోరణుల గురించి ప్రజలను అప్రమత్తం చేసేందుకు సమాయత్తం కావాలి.

– భాషోద్యమ సైనికులుగా శ్రమించి, తెలుగు భాషోద్యమాన్ని ప్రజాపరం చేయడంలో భాగస్వాములు కావాలి.

- సీబీఐ పూర్వ జెడీ లక్ష్మీనారాయణ
- ఏ ప్రాంతానికి ఆ భాష ఉండాలి : పి. మధు

ప్రజాశక్తి – విజయవాడ అర్బన్

సమాజాన్ని మార్చగల శక్తి కవులకు మాత్రమే ఉందని సీబీఐ పూర్వ జేడీ వి.విలక్ష్మీ నారామణ అన్నారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభలులో భాగంగా రెండోరోజు ఆదికవి నన్నయ్య వేదికపై 'మారుతున్న సామాజిక పరిస్థితుల్లో రచయితల పాత్ర' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. కవులు సాహిత్యం ద్వారా సమాజంలో చైతన్యం తీసుకొచ్చారన్నారు. కవి తీసుకొచ్చింది వందేమాతరం ఉద్యమమన్నారు. ఇది బ్రిటీష్ వారి గుండెలపై బాకులాగా మారిందన్నారు. అంతటి శక్తివంతమైన సామర్థ్యం కవులకు ఉందన్నారు. సామాజిక చైతన్యం తీసుకురావడానికి, బాల్య వివాహాలను అరికట్టడానికి కవులు తమ కవితల ద్వారా చైతన్యాన్ని తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. చట్టం తీసుకువచ్చినంత మాత్రాన సమాజం మారదని, . చట్టాలు కేవలం చట్టాలు మాత్రమే సమాజంలో ఉన్న పరిస్థితిని మార్చలేవన్నారు. కవులు రచనల ద్వారా మాత్రమే సామాజిక పరిస్థితులను మార్చగలరన్నారు. రచయితలు అన్యాయాలను, అక్రమాలను ప్రతిఘటించడానికి ప్రాణాలను సైతం లెక్కచేసేవారు కాదని నాకు గట్టి నమ్మకం ఉందన్నారు. పదేళ్లలో రానున్న మార్పుల కోసం మేము ఏవిధంగా మా భూమికను పోషించగలనని కవులు అనుకుని ఇటువంటి సమావేశాల్లో చర్చించుకోవాలన్నారు. టెక్నాలజీ పరంగా చాలా వేగంగా మార్పులు వస్తున్నాయని, . కవులు కూడా టెక్నాలజీ కన్నా ముందుగానే ఆలోచించి రచనలు చేసి సమాజాన్ని మార్చేందకు కృషి చేయాలన్నారు.

హిందీ భాషను బలవంతంగా రుద్దే ప్రయత్నం
సిపిఎం రాష్ట్ర నాయకులు పి.మధు

కేంద్ర ప్రభుత్వం హిందీ భాషను, ఆంగ్లభాషను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోందని సిపిఎం రాష్ట్ర నాయకులు పి.మధు విమర్శించారు. ఏ ప్రాంతానికి ఆప్రాంత భాష ఉండాలని అప్పుడే మాతృభాష అభివృద్ధి చెందుతోందన్నారు. విద్యావిధానంలో మార్పులు అంటూ పెద్ద ఎత్తున తీసుకొచ్చి విద్యారంగాన్ని పాడు చేశారన్నారు. విద్యా రంగంలో వస్తున్న మార్పులు అవసరమనీ, అవి మాతృభాషను విడనాడే విధంగా ఉండకూడదన్నారు. కవులు కూడా మంచి కవితలు చేసి సమాజంలో మంచి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని అందుకు ఈమహాసభలు దోహదం కావాలన్నారు.

తెలుగును ముందుకు తీసుకెళ్లాలి
ఐఎఎస్ అధికారి ఎ బి వెంకటేశ్వరరావు

తెలుగును ముందుకు తీసుకెళ్లకపోతే ఆంధ్రప్రదేశ్‌కి అస్థిత్వం లేదని,ప్రజలందరూ దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని ఐపిఎస్ ఆఫీసర్ ఎ. బి. వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం విజయవాడ లోని పి.బి.సిద్దార్థ అకాడెమీలో నిర్వహించబడుతున్న ఐదో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో పాల్గొని, 'మారుతున్న సామాజిక పరిస్థితుల్లో రచయితల పాత్ర' అనే అంశంపై సంభాషించారు. అందరికీ తెలిసి కూడా తరచూ మర్చిపోయేదేమిటంటే ఆంధ్రప్రదేశ్ ఆస్థిత్వం, ఆంధ్రప్రదేశ్ చిరునామా కేవలం తెలుగు మాత్రమేనన్నారు. దేశం మొత్తానికి ఒక ప్రిన్సిపల్‌గా, భౌగోళిక రాజకీయ సూత్రంగా నేర్పించి ఎందుకనో మనం మాత్రం తెలుగును మర్చిపోతున్నామన్నారు. ఈనాడు బాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పడటం, అందులోనూ తెలుగువారు పోషించినటువంటి ముఖ్యమైన పాత్రను ఈనాటి తరం వారు, ఇంతకు ముందు తరం వారు కూడా మర్చిపోయారనిపిస్తోందన్నారు. ఆ విషయం గుర్తుండి ఉంటే తెలుగు భాషను గత 30–40 సంవత్సరాలుగా విస్మరించి ఉండేవారు కాదన్నారు. తెలుగువారు ఒక భాషగా, ఒక జాతిగా, ఒక సంస్కృతిగా తమను తాము గుర్తించకపోవడం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాయలసీమ, మధ్యాంధ్ర అంటూ పలురకాలుగా తెలుగును విభజిస్తున్నామన్నారు. మనం ఎక్కడివారం అంటూ చూసుకునే దౌర్భాగ్యపు పరిస్థితి వచ్చినదని అన్నారు. తెలుగు ప్రజలకు ఒక ఐడెంటిటీ అనేది ఉండడం రూపు మాపిపోయిందన్నారు. ఈకార్యక్రమానికి హైదారాబాద్‌కు చెందిన ప్రముఖ కవి విహారి అధ్యక్షత వహించగా ఆచార్య పరిఇ నామనరసింహం, డాక్టర్ నాగులపల్లి భాస్కరరావు, హాస్యబ్రహ్మ శంకరనారాయణ, డాక్టర్ కేతవరపు రాజశ్రీ తదితరులు ప్రసంగించారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు మధు


లక్ష్మీనారాయణ


బుద్ధప్రసాద్


వెంకటేశ్వరరావు


జొన్నవిత్తుల

చరిత్రను తెలుగులోనే భోదించాలి
చరిత్ర రంగ సదస్సులో మండలి బుద్ధప్రసాద్

తెలుగువారికున్న ఘనమైన చరిత్రను తప్పనిసరి సబ్జెక్టుగా చేసి, తెలుగులో భోదించినపుడే అది ప్రజలకు చేరుతుందని మాజీ ఉపసభాపతి, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవాధ్యక్షులు, తెలుగు భాషా సంఘం మాజీ అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. 5వ ప్రపంచ రచయితల మహా సభల సందర్భంగా నందమూరి తారకరామారావు వేదికపై జరిగిన చరిత్ర రంగ ప్రతినిధుల సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. మన చరిత్ర రచనకు గతంలో ఎంతోమంది మహనీయులు జీవితాలను త్యాగం చేశారని, వారి స్ఫూర్తితో ఈ తరం చరిత్రకారులు పూనుకుని తెలుగువారి చరిత్రను సుసంపన్నం చేయాలని బుద్ధప్రసాద్ అన్నారు. చరిత్ర ప్రతినిధుల సభకు అధ్యక్షత వహించిన చరిత్ర పరిశోధకులు ఈమని శివనాగిరెడ్డి మాట్లాడారు. డాక్టర్ సి.హెచ్.ఎస్ సుందర్ కళాశాల స్థాయి వరకు చరిత్రను, సాంకేతిక వృత్తి విద్యతో పాటు అన్ని కోర్సులలోను తప్పనిసరి సబ్జెక్టుగా భోదించడానికి, రాష్ట్రం విడిపోయినపుడు హైదరాబాద్‌లో ఉండిపోయిన ఈ ప్రాంతానికి చెందిన పురాతన వస్తువులను, వ్రాత పత్రములను ఇక్కడికి తరలించడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్న తీర్మానాలను చదివి వినిపించారు. మహమ్మద్ సిలార్, డా.మొవ్వ శ్రీనివాసరెడ్డి, డా.గోవిందు, సురేంద్ర, తవరం వెంకటేశ్వరరావు, చెన్ను గాంధీ లు చరిత్ర ప్రాముఖ్యత, రచనా బోధన పద్ధతులు, తెలుగు మాధ్యమాలలో భోదించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.



ఉత్సాహం ...ఉల్లాసం

ప్రజాశక్తి – విజయవాడ అర్బన్

తెలుగు రచయితల మహాసభల్లో భాగంగా రెండవ రోజు శనివారం సాహితీ సదస్సులతో పాటు విదేశీ ప్రతినిధుల సభలు ఉత్సాహంగా జరిగాయి. తొలిరోజు మహాసభల్లో గరికపాటి నరసింహారావు ప్రసంగం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగగా రెండవ రోజు మహాసభల్లో జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు తెలుగు పద్యాలు, పాటలతో మహాసభల్లో కవులు, భాషాభిమానులకు ఉత్సాహాన్ని కలిగించారు. రెండోరోజు విదేశీ ప్రతినిధులు ఎక్కువ మంది రావంతో విదేశీయులు కూడా చక్కని తెలుగు మాట్లాడుతూ ఒకరినొకరు కుశల ప్రశ్నలు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు.

విదేశీ బాలుడి నోట తెలుగు పాట...

మహాసభల్లో విదేశీ ప్రతినిధుల సదస్సులో భాగంగా పోలెండ్‌కు చెందిన బుజ్జి అనే బాలుడు ఘంటసాల పాటలతో సభికులను అలరించాడు. అతి చిన్న వయసులో బాలుడుకు కనీసం తెలుగు మాట్లాడటం కూడా రాదు కాని తెలుగు పాటలు మాత్రం చక్కని లయబద్ధంగా పాడి అలరింపచేశాడు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

శనివారంనాడు తెలుగు పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహాన్ని కల్గించాయి. సాయంత్రం ముగింపు సభ అనంతరం అముక్త మాల్యద నృత రూపకం విశేషంగా ఆకట్టుకుంది.





ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.